W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

22-1-2026





## అంగరంగ వైభవంగా అడవి బిడ్డల జాతర..!

మండల పరిధిలోని పడమట నర్సాపురంలో ఆదివాసి వనదేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల జన జాతర సాంప్రదాయ ఆదివాసి కొమ్ము నృత్యాలతో, డోలి దరువులు, సన్నాయి మేళతాళాలతో, గణాసారుల పూనకాలు, భక్త జనసంద్రం నడుమ అంగరంగ వైభవంగా బుధవారం ప్రారంభమైంది. ఈ జాతర ను స్థానిక ఎస్సై బాదావత్ రవి ప్రారంభించగా, జాతర మొదటి రోజు కార్యక్రమాలలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు తో కలిసి పాల్గొన్నారు.

08



05

## గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి

గ్రామాలలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వైద్యం చేసే ఆరచవతీతీచంపి,పిఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ గ్రామీణ వైద్యులకు సూచించారు. మంగళవారం కారేపల్లి మండల పరిధిలోని క్రాస్ రోడ్‌లో ఈ నెల 25న ఖమ్మం పట్టణంలోని కృష్ణ ఫంక్షన్ హాల్‌లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 24వ మహాసభకు సంబంధించి బ్రోచర్ను వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ విడుదల చేశారు.




03

## ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి

జిల్లాలో నిర్వహించనున్న ఇంట ర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావ రణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు.




# సింగరేణి హెడ్డాఫీస్ ముందు బీఆర్ఎస్ ధర్నా

07

- టెండర్ల ప్రక్రియపై సిబిఐ విచారణ జరిపించాలి
- సింగరేణి కాలరీస్ కంపెనీని రక్షించుకోవాలి
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు



సిరుల తల్లి సింగరేణి కంపెనీని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డంగా దోచుకుంటుందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, వనమా వెంక టేశ్వరరావులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా కేటాయించబడిన సింగరేణి టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి ముందు బైక్ ర్యాలీతో నిరసన తెలిపారు.



## బ్రాహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

బ్రాహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో అఖిల భారత బ్రహ్మణ ఫ్రంట్ ఆధ్వర్యంలో నూతన కమిటి రాష్ట్ర అధ్యక్షుడు గా ఇంగువ రామకృష్ణ తో పాటు కమిటి ప్రమాణాస్వీకారం చేశారు.



## మునిసిపల్ ఎన్నికలలో బీజేపీ సత్తా చాటాలి

మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీని అత్యధిక స్థానాల్లో గెలిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేయాలని రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు అన్నారు. ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కోటమర్తి.సుదర్శన్ , సాగర్ ఆధ్వర్యంలో మారేమ్మ గుడి వద్దగల శ్రీనివాస్ రెడ్డి ఫంక్షన్ హాల్లో సన్నాహక సమావేశం జరిగింది



# బుడ్డగూడెం పాఠశాలకు జిల్లా స్థాయి ప్రథమ అవార్డు

**బూర్గంపహాడ్ మహా:** 2025--2026 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి స్వచ్ఛ మరియు హరిత విద్యాలయ రేటింగ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 8 పాఠశాలలకు అవార్డులు ప్రకటించారు. ఈ రేటింగ్?లో బూర్గంపాడు మండలంలోని ఎంపీపీ ఎస్ బుడ్డగూడెం పాఠశాల ప్రైమరీ స్థాయిలో బెస్ట్ స్కూల్ అవార్డు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ అవార్డును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ పాటిల్ జిల్లా కేంద్రంలోని ఆనందగని స్కూల్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో బుడ్డగూడెం పాఠశాల ప్రతినిధులకు అందజేశారు. పాఠశాలలో స్వచ్ఛత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ చర్యలు, విద్యార్థుల అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు ఈ అవార్డు దక్కినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక పట్టణ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఉషారాణి బుడ్డగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. ఈశ్వర్ ఉపాధ్యాయులు మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన పాఠశాల యాజమాన్యాన్ని జిల్లా అధికారులు అభినందించగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

## సారపాక బ్రిలియంట్‌లో ఉచిత అక్షరాభ్యాస వేడుకలు



**బూర్గంపహాడ్ మహా:** స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల నందు ఈ నెల 23వ తేదీన శ్రీ సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా అంగరంగ వైభవం గా బూర్గంపాడు మండల పరిసర ప్రాంతంలో మూడు సంవత్సరాలు ఆపై పడిన చిన్నారులకు ప్రతి సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా వేద పండితులు ఆధ్వర్యంలో ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము నిర్వహిస్తు న్నట్టు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ గురుబ్రహ్మ అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఎన్.ఆర్ ఒక ప్రకటనలో తెలియజేశారు, అక్షరాభ్యాస ముహూర్తము శుక్రవారం రోజు ఉదయం గం 8:00 లకు బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో నిర్వహించబడునని, చిన్నారులకు అక్షరాభ్యాసం చేసుకొనదళ చు తల్లిదండ్రులు చిన్నారుల పేర్లు ముందుగా బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసు కోగలరని పూర్తి వివరాలకై ఈ ఫోన్ నంబర్సు ని సంప్రదించాలని తెలిపారు.

## ఇరవెండిలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపాడు మండల పరిధిలోని ఇరవెండి పంచాయతీ పల్లెదవాఖానలో చిన్న పిల్లలకు ప్రతినెల వేయాల్సిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన చిన్నారులకు టీకాలు వేసి, తల్లిదండ్రులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇరవెండి పంచాయతీ ఉపసర్పంచ్ మహంకాళి రామారావు పాల్గొని తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. మూఢనమ్మకాలకు లోనుకాక ప్రభుత్వం చేపట్టిన టీకా కార్యక్రమాలను తప్పకుండా సకాలంలో పూర్తిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లెదవాఖాన సిబ్బంది పి. జ్యోతి (ఎంఎల్?హెచ్?పీ), పి. సుందర్ వాణి, ఎస్. సుజాత (ఏఎన్?ఎం), ఆశా కార్యకర్తలు ఈ. తారాదేవి, కె. సీత, కె. పద్మ పాల్గొని సేవలు అందించారు.



# ఘనంగా రాధిక స్కూల్ వార్షిక క్రీడలు ప్రారంభం

**విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలి: ఎస్సై సురేష్**





**పినపాక, మహా:** మండల పరిధి ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్లోని రాధిక పాఠశాల నందు బుధవారంఘనంగా వార్షికోత్సవ క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడూళ్ళ బయ్యారం ఎస్సై పి సురేష్ పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు ఆయనకు కవాతు తో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం క్రీడాకారులు ముఖ్య అతిథికి గౌరవ వందనం సమర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్ర ీడల్లో కూడా రాణించాలని అన్నారు. క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించి ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండేందుకు ఉపయోగపడ తా య ని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి తమ గురువులను గౌరవించాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఈ క్రీడలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..అనంతరం రాధిక స్కూల్ వార్షికోత్సవ 2026 క్రీడలను పాఠశాల యాజమాన్యంతో కలిసి ప్రారంభించారు...ఈ కార్యక్రమంలో రాధిక విద్యాసంస్థల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్స్ చింతకుంట జయసింహా రెడ్డి, సంపత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నిరోషా, పాఠశాల ప్రిన్సిపాల్ సాజీమన్ వర్మ, ఇంచార్జ్ హిమబిందు, పిఈటీ మహేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# పల్లె క్రీడాకారులు ప్రపంచ విజేతలుగా నిలవాలి

**గ్రామస్థాయి క్రీడాకారులను సీ.ఎం కప్ కు ఎంపిక ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్**



**సత్తుపల్లి, మహా:** గ్రామస్థాయి క్రీడాకారులను ప్రపంచం గర్వించేలా తీర్చిదిద్దడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సీఎం కప్ 2026 కు క్రీడాకారుల ఎంపికను స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. మండల పరిధిలోని 21 పంచాయతీలను నాలుగు క్లస్టర్లుగా విభజించి మొదట గ్రామస్థాయి క్రీడాకారులకు పోటీ నిర్వహించి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఉన్నతిని కల్పించి రాష్ట్రస్థాయి పోటీలలో తలబడే విధంగా చర్యలు చేపడుతున్నారు. ఈ పోటీల్లో భాగంగా కిష్టారం క్లస్టర్ లోని నాలుగు గ్రామాల క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ నరుకుళ్ళ రాజేశ్వరి-అప్పారావు తో కలిసి వాలీబాల్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి కార్యదర్శి నరుకుళ్ళ అప్పారావు, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎంవి రమణ, మాజీ సర్పంచ్ రేణుక ఈశ్వర్, మారోజు నాగేశ్వరరావు, ఇరప కృష్ణారావు, తాళ్ల రమేష్, పత్తిపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
22-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పులి కదలికలపై నిఘా





**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మండలంలోని కావడిగుండ్ల గ్రామ సమీపంలో ఇటీవల జరిగిన పులి దాడి ఘటనకు సంబంధించిన స్థలాన్ని అశ్వారావుపేట ఎసచవతీతీచ యయాతిరాజు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు, పులి సంచారం, దాడి తీరుతో పాటు గుర్తించిన అడుగుజాడల వివరాలను ఎసచవతీతీచకి వివరించారు. ఘటనా స్థల పరిశీలన అనంతరం ఎసచవతీతీచ యయాతిరాజు గ్రామస్థులతో మాట్లాడి వారిని అప్రమత్తం చేశారు. అటవీ ప్రాంతాలకు సమీపంలో నివసించే ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దని, ముఖ్యంగా రాత్రి వేళల్లో ఒంటరిగా సంచరించకూడదని సూచించారు. పశువులను మేతకు తీసుకెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిధంగా పులి సంచారం లేదా అనుమానాస్పద జంతు కదలికలు కనిపించినా, పశువులపై దాడి వంటి ఘటనలు చోటు చేసుకున్నా వెంటనే పోలీసులకు లేదా అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు భయాందోళనకు లోనుకాకుండా, అధికారుల సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఎసచవతీతీచ స్పష్టం చేశారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విస్తృత స్థాయి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ తో కలసి అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు సూచనలను ఇచ్చారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. సమర్ధవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తిని చాటేలా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు. ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఫైర్ ఇంజెన్ అందుబాటులో ఉండాలని ఫైర్ శాఖ అధికారిని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రోటోకాల్ ను పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సారపాక సర్పంచ్ కిషోర్ నాయక్

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీ లో ఉన్నటువంటి ప్రతి సమస్యను పరిష్కరించేదిశగా సర్పంచ్ కిషోర్ నాయక్ అడుగులు వేస్తున్నారు. ప్రతి నిత్యం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు వార్డు నెంబర్లు చెప్పినటువంటి సమస్యలను తెలుసుకునేందుకు స్వయంగా పర్యటిస్తున్నారు. బుధవారం నాడు 17వ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, ఉపసర్పంచ్ కన్నిదారి రమేష్, 17వ వార్డులో పర్యటించారు. 17వ వార్డు మసీద్ రోడ్డు పుట్టపర్తి సాయిబాబా ఆలయం ఎదురుగా ఉన్న డ్రైనేజీ ప్రమాదకరంగా ఉండడంతో తక్షణమే మరమ్మతులు చేపట్టాలని తెలియజేశారు అదేవిధంగా అదే ప్రాంతంలో ఉన్నటువంటి ఒక వీధికి వెంటనే సిమెంట్ రోడ్డు వేయాలని ఆదేశించారు. ఉదయం తెల్లవారిన వెంటనే వీధి దీపాలు ఎక్కడ వెలుగుతూ కనిపించకూడదని పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.



# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:**



జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ తో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్షలు 23న, ఎన్విరాన్?మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు 24న నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా ఇంటర్మీడియట్ జనరల్ వొకేషనల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుంచి 20 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ థియరీ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ప్రతిరోజూ ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 37 థియరీ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఫస్ట్ ఇయర్?కు 9,278 మంది, సెకండ్ ఇయర్?కు 9,407 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 550 మంది ఇన్విజిలేటర్లు, 37 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 14 మంది అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్?లు, సిట్టింగ్ స్క్వాడ్?లు నియమించనున్నట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రతకు పోలీస్ శాఖ సహకారంతో కట్టుదిట్టమైన చర్యలు చెపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు విద్యుత్ సరఫరా ఫర్నిచర్ శుభ్రత వైద్య సదుపాయాలు తదితర అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# బాల కార్మికుల నిర్మూలనకు ఆపరేషన్ స్మైల్‌ను సమష్టిగా విజయవంతం చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** బాల కార్మికుల నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బం దీగా అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పిలుపునిచ్చారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్?తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు లేదా సహాయం అవసరమైన పిల్లలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బడీడు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించి విద్యను అందించే బాధ్యతను సంబంధిత శాఖలు సమన్వయంతో నిర్వర్తించాలని తెలిపారు. కుటుంబాలకు దూరంగా ఉన్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చడంతో పాటు అవసరమైతే సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందించాలని ఆదేశించారు. బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు.పాఠశాలల్లో విద్యార్థులకు ఆపరేషన్ స్మైల్ టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్లు ఖాళీగా ఉన్న నేపథ్యంలో ఆశ్రమాలలో ఉన్న పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా వారికి నాణ్యమైన విద్యతో పాటు సాధారణ జీవితాన్ని గడిపే అవకాశం కల్పించవచ్చని తెలిపారు.

FOLLOW: @ANNTELUGU
22-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# మాదక ద్రవ్యాల నియంత్రణ, రహదారుల భద్రతపై పటిష్ట చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు నివారణ మాదకద్రవ్యాల వాడకం నియంత్రణకు శాఖల వారిగా చేపట్టవలసిన కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో విస్తృతంగా చర్చించారు. గంజాయి సాగు అరికట్టేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ద్వారా నిరంతర పర్యవేక్షణ తనిఖీలు చేపట్టాలని రోజువారి తనిఖీ వివరాలను తప్పనిసరిగా నివేదించాలని అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మాదకద్రవ్యాలను వినియోగిస్తున్న వారిని గుర్తించి వారికి తగిన కౌన్సిలింగ్ అందించాలని తెలిపారు. అయినప్పటికీ మాదకద్రవ్యాల వినియోగం కొనసాగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సారా తయారీపై నిఘా మరింత పెంచాలని ఆదేశించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నందుకు పోలీస్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. చైతన్యం కార్యక్రమంలో భాగంగా బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహిస్తూ మాదకద్రవ్యాల వినియోగం రక్తదానంపై కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రక్త నిల్వలు తక్కువగా ఉన్న సందర్భాల్లో ముందుగానే సమాచారం అందించడం ద్వారా విస్తృత స్థాయిలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపట్టాలని ముఖ్యంగా భద్రాచలం బ్రిడ్జి ప్రాంతం నుండి అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇందుకు అవసరమైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. యువత నిరుద్యోగం కారణంగా అడ్డదారులు తొక్కకుండా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా జిల్లాలో నిర్వహిస్తున్న ఓరియంటేషన్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా స్థాయి రహదారుల భద్రత కమిటీ సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో రహదారుల భద్రతపై విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్, రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, ఓవర్ స్పీడ్ వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని, వాటి నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖ అధికారులు డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేసే సమయంలో కఠినమైన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.



## సీఎం కప్ ఆటలను ప్రారంభించిన సురేష్ కుమార్, సర్పంచ్ స్వప్న

**తల్లాడ, మహా:** మండల పరిధిలోని మిట్టపల్లి హైస్కూల్ నందు జరుగుతున్న కస్టర్ స్థాయి సీఎం కప్ ఆటల పోటీల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తల్లాడ మండలం ఎంపీడీవో ఏనుగు సురేష్ కుమార్, సర్పంచ్ పోట్రు స్వప్న రూబెన్ కట్ చేసి ప్రారంభించారు, అనంతరం విద్యార్థులకి ఆల్ ద బెస్ట్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు ఆటలు ఉపయోగపడతాయని విద్యారంగం తో పాటు స్పోర్ట్స్ కోటాలో కూడా చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు,ఉద్యోగాలు సంపాదించుకోవచ్చని విద్యార్థులు అంతా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా తెలియజేశారు, పాత మిట్టపల్లి సెక్రెటరీ నీ ప్రత్యేకంగా ఏర్పాటు విషయంలో అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సర్పంచ్, నూతనకల్ సర్పంచ్, లక్ష్మీపురం సర్పంచ్, రామానుజవరం సర్పంచ్ , ఉప సర్పంచులు పీఈటీలు,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బాలపేటలో చిన్నారులను ఆశీర్వదించిన సెక్రటరీ, నాయకులు

**తల్లాడ, మహా:** తల్లాడ మండలంలోని బాలపేట గ్రామానికి చెందిన పాలెపు పుల్లారావు, రమాదేవి దంపతుల కుమార్తె సాహిత్య, కుమారుడు అనుదీప్ ల వోనీల అలంకరణ, పంచ కట్టు వేడుక కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం గ్రామ సెక్రటరీ వెంకటేశ్వరరావు, నాయకులు పొన్నం కృష్ణయ్య, వార్డు మెంబర్ సూదా హనుమంతరావు హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులే రోడ్డు భద్రతకు భవిష్యత్ దూతలు

**భద్రాచలం మహా:** రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా టీజీఎంఆర్?ఎస్ అండ్ జెసి భద్రాచలం బాయ్స్ -1లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం మోటార్ వెహికల్స్ ఇన్?స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, సీట్?బెల్ట్ వినియోగించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడమేనని స్పష్టం చేశారు. పిల్లలు రోడ్లపై నడిచేటప్పుడు,సైకిళ్ళు తొక్కేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, ఆట స్థలంగా మార్చి రోడ్లపై ఇష్టమొచ్చినట్టు ఆడుకోవడం చేయరాదని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా విలువైన ప్రాణాలను కోల్పోయే పరిస్థితికి దారి తీస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడమే కాకుండా, తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. “ఈరోజు మీరు నేర్చుకున్న భద్రతా నియమాలే రేపటి ప్రమాదాల నివారణకు ఆయుధాలు” అని అన్నారు. దేశంలో ప్రతి రోజు వందలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, అందులో ఎక్కువ శాతం యువతే ఉండటం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను లెక్కచేయకుండా వాహనాలు నడపడం, అతివేగం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్?బెల్ట్ వినియోగించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి చర్యలే ప్రధాన కారణాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదం ఒక క్షణంలో జరుగుతుంది కానీ దాని బాధ కుటుంబాన్ని జీవితాంతం వెంటాడుతుందని ఆయన భావోద్వేగంగా వివరించారు. “మన కోసం ఎదురుచూసే తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఉన్నారని ప్రతి యువకుడు గుర్తుంచుకోవాలి. రోడ్డు మీద నిబంధనలు పాటించడమే నిజమైన బాధ్యత” అని అన్నారు. అనంతరం భద్రాచలం ఏఎంవీఐలు ఫారూక్, రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో సీట్?బెల్ట్ అనివార్యమని సూచించారు. మొబైల్ ఫోన్ వినియోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిద్దెల రవి, రాంబాబు, సిబ్బంది, డివైఎఫఛవతీతీచ జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ పాల్గొని రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడంలో తమ వంతు పాత్ర పోషించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# సర్పంచ్ తులసీరాం మృతి

**నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు**





**కారేపల్లి, మహా:** కారేపల్లి మండల పరిధిలోని బోటితండా గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య తులసిరాం(45) బుధవారం ముఖ్యంగా ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తులసీరాం పరిస్థితి విషమించడంతో మృతిచెందారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో తులసీరామ్ బోటితండా సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచుగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే తులసీరామ్ అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పిం చారు. కొద్దిరోజుల పాటు అక్కడే చికిత్స పొందిన తులసిరాం ఆరోగ్య పరిస్థితి మరిం త క్షీణించడంతో వైద్యుల సలహాతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిం చారు. మృతి చెందిన సర్పంచ్ తులసీరామ్ కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

**నివాళులర్పించిన వైరా ఎమ్మెల్యే, సీపిఎం నేతలు**

సర్పంచ్ తులసీరామ్ మృతదేహాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు , కాంగ్రెస్ నాయకురాలు మంజుల, సీపీఎం నాయకులు పీ.సోమయ్య, భూక్య వీరభద్రం, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, అజ్మీర శోభన్ , వివిధ పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

# గుండెపోటుతో కృష్ణారెడ్డి మృతి

**నివాళులర్పించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**





**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం గాదెపాడు గ్రామానికి చెందిన బీఆరచవతీతీచస్ సీనియర్ నాయకుడు దాచేపల్లి కృష్ణారెడ్డి(60)బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో కన్నుమూశారు. ఉదయం నుండి చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఇల్లెందు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు..మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. గ్రామ పెద్దగా వ్యవహరించే కృష్ణారెడ్డి అకాల మరణంతో గాదేపాడు పరిసర గ్రామాలలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు (డివి),గాదేపాడులో లతోపాటు నాయకులు పీ.సోమయ్య, భూక్య వీరభద్రం, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, ఎండి ఇస్మాయిల్ సందర్శించి నివాళులర్పించారు.

# ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడమే లక్ష్యం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ప్రతి ఇంటికి నాణ్యమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా "జల్ శక్తి అంకల్" ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిం చడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీ నుండి 20 రోజులపాటు ప్రత్యేక కార్యాచరణగా జల్ శక్తి అంకల్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరాలో ఉన్న లోపాలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా కార్యాచరణ రూపొందించామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి గ్రామ మండల స్థాయిలలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయా లని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించి ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే గుర్తించి సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు.

# పాలకుల విధానాలపై ప్రజా చైతన్యం చేయాలి

**రాటుదేలిన పోరాట యోధుడు రేమల బిక్షం... సీపీఎం నేత పీ. సోమయ్య**




**కారేపల్లి, మహా:** యుద్ధోన్మాదం టారీప్ పెంచటం వంటి చర్యలతో ప్రపంచం పై అమెరికా అధ్యక్షులు ట్రంపు పెట్రేగి పోతున్నాడని సీపీఎం రాష్ట్ర నాయకులు పీ. సోమయ్య విమర్శించారు. కారేపల్లి మండలం తవిసిబోడు లో కూలి, పోడు పోరాట యోధుడు సిపిఎం సీనియర్ నాయకులు రేమల బిక్షం సంస్మరణ సభ సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పీ.సోమయ్య మాట్లాడుతూ ప్రపంచంలోని సహజ వనరులపై కన్నేసిన అమెరికా, వనరులున్న దేశాలను తన గుప్పెట్లో ఉంచుకోవటానికి బెదిరింపు చర్యలకు పాల్పడుతుందని అని అన్నారు. భారతదేశం నుంచి వచ్చే వస్తువు లపై టారిఫ్ పెంచుతూ ఇతర దేశాల నుండి దిగుమతులపై ఆంక్షలు పెడుతున్న అమెరికా దూకుడు చర్యలపై ప్రధాని మోడీ మౌనం వహించటం విచారకరమన్నారు. దేశంలో కుల, మత ప్రాంత విభజనతో ప్రజలను విభజిస్తూ పాలిస్తున్నారని విమర్శించారు. దేశ సంపదను అదాని అంబానీలకు కట్టబెడుతున్న నేటి పరిస్థితులలో కమ్యూనిస్టులు ఎర్ర జెండా బలపడాల్సిన సమయంలో రేమల బిక్షం వంటి కామ్రేడ్ని కోల్పోవడం ప్రజా ఉద్యమానికి తీరని లోటు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కనీస మద్దతు ధర చట్టం లేకపోవడం, ఉపాధి హామీ పథకాన్ని వెన్ను విరిచే విధంగా పేర్లు మార్చి గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేయడం, వందల సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ బిల్లులుగా తెచ్చి పేదల హక్కులను హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే రేమల్ల బిక్షమయ్యకు ఇచ్చే నిజమైన నివాళిని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, భూక్య వీరభద్రం , జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, డివిజన్ కమిటీఊ సభ్యులు వజ్జా రామారావు, తూము సుధాకర్, బాదావత్ శ్రీను, నాయకులు మన్నెం బ్రహ్మయ్య, రేగళ్ల మంగయ్య, ఎనమనగండ్ల రవిబాబు, అజ్మీర శోభన్ బాబు, రేమల బాబు, రేమల వీరస్వామి, రేమల్లె జైపాల్, కొర్సా కోటి, నునవత్ వెంకన్న, ఎస్ కే చిన్న సైదులు, దొంతసర్ప లాలయ్య, గ్రామ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి

**సంక్షేమ సంఘం బ్రోచర్ను విడుదల చేసిన వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్**



**కారేపల్లి, మహా:** గ్రామాలలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వైద్యం చేసే ఆరచవతీతీచంపి,పిఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ గ్రామీణ వైద్యులకు సూచించారు. మంగళవారం కారేపల్లి మండల పరిధిలోని క్రాస్ రోడ్ లో ఈ నెల 25న ఖమ్మం పట్టణంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 24వ మహాసభకు సంబంధించి బ్రోచర్ను వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాత్రి పగలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు పరిమితికి లోబడి మాత్రమే వైద్యం అందించాలన్నారు. పేద కుటుంబాలకు సాధ్యమైనంత తక్కువ ధరలో వైద్యం అందించాలన్నారు. ఈనెల 25న ఖమ్మంలో జరిగే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభ విజయవంతం కావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. అలాగే గ్రామీణ వైద్యులందరికీ శుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి పగడాల మంజుల,నాయకులు బానోతు రామ్మూర్తి,సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,మేదరి రాజా, షేక్ షఫీ,తాజుద్దీన్,ఆదెర్ల రాములు,సూరపురెడ్డి కమలాకర్ రెడ్డి,గుగులోతు బిక్షం,సర్పంచులు మేదరి వీర ప్రతాప్,ఈసాల వెంకటేశ్వర్లు, భూక్య బాలు,దండు ప్రవీణ్ కారేపల్లి ఎస్సై బైరు గోపి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్

**తల్లాడ జనవరి 21, ( మహా):** తల్లాడ మండలం అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్లస్టర్ స్థాయి క్రీడలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలకు అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,సర్పంచ్ ప్రభాకర్,ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు లు పాల్గొని వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, వ్యక్తిత్వ వికాసానికి, దేహదారుఢ్యానికి ఎంతో గాను ఉపయోగపడతాయని కాబట్టి ప్రతి విద్యార్థి క్రీడలపై మక్కువ పెంచుకొని క్రీడా స్ఫూర్తిని చాటాలని.నేడు క్రీడలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నాయని.క్రీడల్లో మంచి నైపుణ్యత ప్రదర్శించి ఉన్నత స్థాయిలో రాణించాలని. ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,



సూదా హనుమంతరావు, పొన్నం కృష్ణయ్య, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, పంచాయతీ గుమస్తా రమేష్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గిరిజా,శ్రీదేవి, ఇమ్మానుయేల్ రాజ్, స్వామి,గోపాల్ రావు తదితరులు ఉన్నారు

# బ్రహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

**నేలకొండపల్లి, జనవరి 21 మహా:** బ్రహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో అఖిల భారత బ్రహ్మణ ఫ్రంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర నూతన కమిటి రాష్ట్ర అధ్యక్షుడు గా ఇంగువ రామకృష్ణ తో పాటు కమిటి ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యఅతిధిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బ్రహ్మణులను అన్ని రాజకీయ పార్టీలు గుర్తింపు ఇవ్వాలంటే అంతా సంఘటితంగా ముందుకు సాగాలని సూచించారు. త్వరలో జరగనున్న కార్పోరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలలో అధిక స్థానాలు కేటాయించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను బ్రహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు కూడ రేషన్ కార్డులు కూడ తీసుకోకపోవటం బాధకరమని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ రేషన్ కార్డు పొందాలని సూచించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల తీసుకోవాలని అన్నారు. 50 లక్షల మంది కి ఉచితంగా ప్రభుత్వం కరెంట్ అందిస్తున్నట్లు తెలిపారు. 70 లక్షల మంది కి కొత్తగా రేషన్ కార్డులు అందించారని అన్నారు. దీని ద్వారా సన్న బియ్యం తో పాటు, వైద్య సేవలు పొందవచ్చునని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సంఘం బలోపేతం కు కృషి చేయాలని అన్నారు వృత్తి ధర్మంతో పాటు



సమాజంలో ప్రభుత్వం అందించే పథకాల లబ్ది పొందాలని సూచించారు. రాజకీయ పార్టీలు గుర్తించాలంటే ముందుగా బ్రహ్మణులు ఏకతాటి పై రావాలని.. అందుకు వారిలో చైతన్యం తీసుకరావాల్సిన బాధ్యత కమిటి ప్రతినిధుల పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్, సంఘం ప్రతినిధులు సాయినాథ్, కె.నరసింహారావు, ఉమాప్రసాద్, నిశాంత్ శర్మ, లావణ్య, లింగమూర్తి, నరసింహామూర్తి, సర్పంచ్ వెంకటలక్ష్మి, వివిధ పార్టీల ప్రతినిధులు మానుకొండ దుర్గారావు, వడ్డె జగన్, కడియాల నరేష్, ఆశోక్ పాల్గొన్నారు.

# ఆటల పోటీలను ప్రారంభించిన సర్పంచ్ బోయిన వేణు

**నేలకొండపల్లి, మహా:** మండల కేంద్రంలోని రాయిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గ్రామ సర్పంచ్ బోయిన వేణు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . సర్పంచ్ మాట్లాడుతూ .. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ఎదగాలని సూచించారు. ఆటల పోటీలను ప్రారంభించారు.. కార్యక్రమంలో ఎంఈఓ చలపతి హెచ్చవతీచం బి వెంకటేశ్వరావు,నాగార్జున సత్యనారాయణ, గ్రామ సెక్రెటరీ ఉప సర్పంచ్ ప్రేమ కుమార్ స్కూల్ పిటి తదితరులు పాల్గొన్నారు





# టెన్త్ విద్యార్థులకు టాలెంట్ టెస్టు

**కారేపల్లి, మహా:** సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండల స్థాయి టాలెంట్ టెస్ట్ విజేతలకు ఎంఈఓ జయరాజు బహుమతులను అందజేశారు. తెలుగు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు వేరువేరుగా టాలెంట్ టెస్ట్ నిర్వహించి పాల్గొన్న ప్రతి విద్యార్థికి పెన్నులు అందజేయడంతో పాటు విజేతలైన వారికి ప్రత్యేక బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఫోరం మండల బాధ్యులు బాసు, నరసింహ పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ -మణుగూరు రైలుకు కారేపల్లిలో హాల్టింగ్ పునరుద్ధరణ

**కారేపల్లి, మహా:** సికింద్రాబాద్ – మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ (12745) రైలుకు నేటినుండి కారేపల్లి రైల్వే స్టేషన్ లో నిలుపుదలను పునరుద్ధరిస్తూ రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మణుగూరు నుండి సికింద్రాబాద్ కు వెళ్లేటప్పుడు ఈ రైలుకు కారేపల్లి రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఉండగా తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుండి మణుగూరు వచ్చేటప్పుడు కారేపల్లి స్టేషన్ లో హాల్టింగ్ లేదు. ఈ సమస్యతో పాటు కరోనా సమయంలో రద్దు అయిన మిగతా రైళ్ళను పునరుద్ధరించాలని, భద్రాచలం రోడ్డు తిరుపతి మధ్య కొత్త రైలును నడపాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఇటీవల కారేపల్లి పర్యటనకు వచ్చిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎంపీ ఈ విషయాలను రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ కు కారేపల్లి స్టేషన్లో హాల్టింగ్ కల్పిస్తూ రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమస్య పరిష్కారానికి కృషిచేసిన ఎంపీ రఘురాం రెడ్డి కి సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# చదువుతో పాటు క్రీడలు చాలా అవసరం





**నేలకొండపల్లి, మహా:** విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్నం భోజనం నాణ్యత లో రాజీ పడొద్దని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ ఆశోక్రాణి సూచించారు. స్థానిక పాఠశాలను బుధవారం సందర్శించారు.విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు, అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించి....విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడి.. విద్యార్థులను ప్రోత్సాహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం ను ఇంటి దగ్గర తిన్నంత ఫీలింగ్ ఉండేలా అందించాలని అన్నారు. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితులలో రాజీ పడొద్దని సూచించారు. అదే విధంగా విద్యార్థులకు చదువు తో పాటు క్రీడలు చాలా అవసరం అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సోసైటీ మాజీ చైర్మన్ డి.బాలాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రహదారి భద్రతా నియమాలు పాటించాలి

**పినపాక, మహా:** ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటించాలి అని ఏడుల్ల బయ్యారం ఎస్సై సురేష్ సూచించారు. బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏడూళ్ళ బయ్యారం పరిధిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఐలాపురం వద్ద, మల్లారం వద్ద ప్రమాదాలు జరుగుతూ ఉండడంతో వాటిని ప్రమాద కేంద్రాలుగా గుర్తించి హెచ్చరికలు జారీ చేశామని తెలిపారు. ప్రమాదాల్లో నష్టపోయిన వారి కుటుంబ సభ్యుల మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వాహనదారులు, స్థానిక




ప్రజలు పాల్గొని రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్య సూచనలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని తెలిపారు. ఇవి కేవలం చట్టపరమైన నిబంధనలు మాత్రమే కాకుండా, ప్రాణాలను కాపాడే రక్షణ కవచాలుగా పనిచేస్తాయని వివరించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇది నేరమే కాకుండా ప్రాణాంతకమని హెచ్చరించారు. వేగ నియంత్రణ పాటించకపోవడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, సిగ్నల్స్?లను ఉల్లంఘించడం, మైనర్లు వాహనాలు నడపడం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో మార్పు రావాలని, రోడ్డు ప్రమాదాలు తగ్గి సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మహా పత్రిక
ANN తెలుగు




# శైలో బంకర్ నిర్మాణంలో అవగాహన లోపం నాదే

- సింగరేణి కమిషన్లకు కాలనీవాసుల ప్రాణాలను పణంగా పెట్టారు
- శైలో బంకర్ నిర్మాణంపై ఎవరి ప్రయోజనం వారిదే
- తమ ప్రాంతానికి పునరావాసం కల్పించాలి కాలనీవాసుల డిమాండ్

**సత్తుపల్లి,మహా:** సత్తుపల్లి జలగం వెంగళరావు ఉపరితల గని నుండి కొత్తగూడెం రుద్రంపూర్ ప్రాంతానికి బొగ్గు తరలించడానికి కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీకి సమీపాన ఏర్పాటుచేసిన శైలో బంకర్ నిర్మాణం (ట్రైన్ లోడింగ్ పాయింట్) పూర్తిగా తన అవగాహన లోపంతో జరిగిందని సత్తుపల్లి ఏరియా జి.ఎం కార్యాలయంలో జి.ఎం చింతల శ్రీనివాస్ ఎదుట మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అంగీకరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో శైలో బంకర్ కాలుష్యంతో అంబేద్కర్ నగర్, బీసీ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కాలనీ ప్రజలకు పునరావాసం కల్పించడంలో సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకోవాలని జి.ఎం ను మాజీ ఎమ్మెల్యే సండ్ర కోరారు.

### అధిక కమిషన్లకు మా ప్రాణాలు పణంగా పెట్టారు

స్వచ్ఛమైన వాతావరణంలో జీవనం సాగిస్తున్న కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీ పై గత ప్రభుత్వం కక్షపూరిత రాజకీయంతో సింగరేణి యాజమాన్యం సమర్పించే అధిక కమిషన్లకు కక్కుర్తి పడి తమ బ్రతుకులపై బొగ్గు చిమ్మరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మంట పెడితే పొగ వస్తుందని, బొగ్గు లోడ్ చేసే క్రమంలో దుమారం లేస్తుందనే విషయంపై అవగాహన లేదనడం మాజీ ఎమ్మెల్యేకు సరికాదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### శైలో బంకర్ నిర్మాణంపై ఎవరి ప్రయోజనం వారిదే..

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిర్మించిన శైలో బంకర్ నుండి వెలువడే కాలుష్యంతో ప్రాణాలు కోల్పోతున్నాం రక్షించండి అని అంబేద్కర్ నగర్, బీసీ కాలనీవాసులు సుమారు 35 రోజులు నిరసనలు తెలిపారు. నిరసనకు స్పందనగా బాధితులకు న్యాయం చేస్తామని కాలనీకి పునరావాసం కల్పిస్తామని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రులు హామీ ఇవ్వడంతో గుడ్డిగా నమ్మిన గ్రామస్తులు నిరసన విరమించారు. ప్రాణ సంకటంలో ఉన్న గ్రామానికి హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ ఎటువంటి పురోగతి లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. రాష్ట్ర అభివృద్ధికి పంట పొలాలు త్యాగం చేసి తమ పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### కాలనీవాసుల డిమాండ్

సింగరేణి కాలుష్యంతో మగ్గుతున్న తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని, తమ కాలనీకి పునరావాసం కల్పించాలని అంబేద్కర్ నగర్ బీసీ కాలనీవాసులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నాయకుల హామీతో తమకు న్యాయం చేస్తారని ఆశాభావంతో 34 రోజులు నిరసన కార్యక్రమాన్ని విరమించామని, సంవత్సరం గడుస్తున్నప్పటికీ కాలనీ పనరావాసానికి ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని, మా సమస్యను నిర్లక్ష్యం చేస్తే సింగరేణి నిర్బంధానికి వెనకాడబోమని హెచ్చరించారు. న్యాయబద్ధమైన తమ డిమాండ్ ను పరిగణలోకి తీసుకొని తక్షణమే అంబేద్కర్ నగర్ బీసీ కాలనీలకు పునరావాసం ఏర్పాటు చేయాలని కోరారు.





# ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల బిజెపి సన్నాహక సమావేశం

## ఎన్నికలలో సత్తా చాటాలి: దేవకీ వాసుదేవారావు

**ముత్తగూడెం, మహా:** ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కోటమర్తి.సుదర్శన్ మరియు సాగర్ ఆధ్వర్యంలో మారేమ్మగుడి వద్దగల శ్రీనివాస్ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కోశాధికారి శ్రీ దేవకీ వాసుదేవరావు మున్సిపల్ ఎన్నికల అనుసరించాల్సిన వ్యూహం పై మార్గదర్శనం చేశారు. రాష్ట్ర పార్టీ నుంచి నియమితులైన మున్సిపల్ ఇంచార్జ్ శ్రీ సిరికొండ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి కి అనుకూల పవనాలు వీస్తున్నాయని, కొత్తగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజలు బిజెపికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని, శ్రేణులు ఆ దిశగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాలేరు అసెంబ్లీకి పోటీ చేసిన నున్నా రవిగారు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు గారు,మున్సిపల్ ఎన్నికల జిల్లా కన్వీనర్ మరియు ఖమ్మం కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ ,కో-కన్వినర్ బోయల వెంకట్ , మున్సిపల్ కన్వీనర్ నకిరేకంటి వీరభద్రం ,కో-కన్వనర్స్ రవి రాథోడ్ , రజనీ రెడ్డి , సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ శ్రీ కృష్ణ ఇతర జిల్లా నాయకులు ఏదులాపురం మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సింగరేణి హెడ్డాఫీస్ ముందు బీఆర్ఎస్ ధర్నా



**భద్రాద్రి బ్యూరో, మహా:** సిరుల తల్లి సింగరేణి కంపెనీని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డంగా దోచుకుంటుందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, వనమా వెంకటేశ్వరరావులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా కేటాయించబడిన సింగరేణి టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి ముందు బైక్ ర్యాలీతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి బొగ్గు పరిశ్రమ మనుగడకే ముప్పు తీసుకువస్తున్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై కార్మికులు ప్రజలు తిరగబడాలన్నారు. తెలంగాణ ప్రజలకు ఉపాధినిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి వెన్నముకగా నిలిచిన సింగరేణి సంస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ టీఎంగా మార్చేసిందని ఆరోపించారు. సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదాన్ని తీసుకువస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పెద్దలు సింగరేణి సింగరేణినీ కొత్త కొత్త అక్రమాలతో దోచుకుంటున్నారని మండిపడ్డారు. సాక్షాత్తు సీఎం, డిప్యూటీ సీఎం, మరో మంత్రి అక్రమంగా సింగరేణి కంపెనీని భ్రష్టు పట్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఒరిస్సా లోని నైనీ బ్లాక్ గనులు సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ ద్వారా కాంగ్రెస్ పెద్దలు సింగరేణిని దోచుకునే కుట్రలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోల్ ఇండియాలో ఎక్కడ లేని సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ సింగరేణిలో ఎందుకు..? అని ప్రశ్నించారు. సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ ద్వారా కాంట్రాక్టర్లను బయట పెట్టి, మభ్యపెట్టి రింగ్గా ఏర్పడి సింగరేణిని దోచుకోవాలని కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. అంతే కాకుండా గతంలో డీజిల్ సింగరేణి బల్క్ సప్లై చేసేదని ఇప్పుడు కాంట్రాక్టర్లకే కేటాయించడంతో మరింత దోపిడీ జరుగుతుందన్నారు. గతంలో మైనస్ 20 టెండర్ కోట్ చేస్తే కాంగ్రెస్ పెద్దలు ప్లస్ 10కి పెంచి మరింత దోపిడి చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇప్పుడు వరకు టెండర్ల దోపిడీపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ హయంలో సింగరేణి సంరక్షించబడిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ వచ్చిన రెండేండ్లలో సింగరేణి సంస్థను మొత్తంగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణి టెండర్లలో జరిగిన దోపిడీపై సీబీఐ దర్యాప్తు చేయాలన్నారు. దోపిడికి సంబంధం ఉన్న ప్రతి అధికారిని, కాంగ్రెస్ పెద్దలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కబంధ హస్తాల నుండి సింగరేణిని కాపాడాలన్నారు. సింగరేణిలో మెడికల్ బోర్డు యధావిధిగా కొనసాగించాలని కారుణ్య నియమాకాలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు లాభాల వాటా, దీపావళి బోనస్ ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 48 వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే సింగరేణికి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, విద్యార్థి, యువజన నాయకులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









# అంగరంగ వైభవంగా అడవి బిడ్డల జాతర..!






మండల పరిధిలోని పడమట నర్సాపురంలో ఆదివాసి వనదేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల జన జాతర సాంప్రదాయ ఆదివాసి కొమ్ము నృత్యాలతో, డోలి దరువులు, సన్నాయి మేళతాళాలతో, గణాసారుల పూనకాలు, భక్త జనసంద్రం నడుమ అంగరంగ వైభవంగా బుధవారం ప్రారంభమైంది. ఈ జాతర ను స్థానిక ఎస్సై బాదావత్ రవి ప్రారంభించగా, జాతర మొదటి రోజు కార్యక్రమాలలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు తో కలిసి పాల్గొన్నారు. అమ్మవారి గద్దెలను దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాంప్రదాయ ఆదివాసి కొమ్ము నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ నాయకులు లాకావత్ గిరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు చాపలమడుగు రామ్మూర్తి, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త కొదుమూరి మధుసూదనరావు అన్నపూర్ణ దంపతుల తోపాటు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జూలూరుపాడు, మహా:









# ఉచిత గ్యాస్‌లు పంపిణీ చేసిన భూక్య రమేష్

## ఆనందం వ్యక్తం చేసిన మహిళలు







**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని పడమట నర్సాపురంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద నర్సాపురం, దండుమింట తండా, బేతాళపాడు, కొమ్ముగూడెం, మాచినేనిపేట గ్రామాలకు చెందిన సుమారు 50 మంది లబ్ధిదారులకు మంజూరి అయిన ఉచిత గ్యాస్ కనెక్షన్‌లను జూలూరుపాడు బిజెపి మండల అధ్యక్షుడు భూక్య రమేష్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి, గ్యాస్ కనెక్షన్ లేని, నిరుపేదలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిరుపేదలకు అనేక రకాల సంక్షేమ పథకాలు పెట్టి అమలు చేస్తుందని అన్నారు. నేడు గ్రామాలలో జరిగే ప్రతి పనిలో కేంద్ర ప్రభుత్వ నిధులే అధిక శాతం ఉన్నాయని తెలిపారు. పీఎం ఉజ్వల యోజన పథకం ద్వారా లబ్ది పొందిన మహిళలంతా ఆనందం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, యువమోర్చ అధ్యక్షుడు రాంబాబు, ఉపాధ్యక్షుడు బాలకిషన్, కార్యదర్శి బాబూలాల్, సోషల్ మీడియా కన్వీనర్ చరణ్, పవన్ తదితర పాల్గొన్నారు.